భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

పటేల్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



గాంధీనగర్ డివిజన్‌లోని వీవీ గిరి హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహ

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎంపీ అభ్యర్థులు
- పలుచోట్ల శోభాయాత్రలు

కాచిగూడ, ఏప్రిల్ 23: ఆధ్యాత్మిక చింతనతో భక్తిభావం పెంపొందించుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. హనుమన్ జయంతి సందర్భంగా మంగళవారం కాచిగూడ హర్రాస్‌పెంట ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అలంకారసేవ, సత్యనారాయణస్వామి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ విగ్, రాజేందర్ పటేల్, వీరాస్వామి, సాయిగిరిధర్, విజయ్‌కుమార్, బి.కృష్ణాగౌడ్, రతన్ విద్యాసాగర్, సత్యనారాయణ, నందకిశోర్‌యాదవ్, శివకుమార్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

- చెప్పల్‌బజార్‌లోని హనుమాన్ ఆలయంలో హనుమన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో కె.సదానంద్, ఎర్ర భీష్మదేవ్, ఎల్. రమేశ్, శేషు, బబ్లూసింగ్, అంటోని, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర ప్రారంభం

హనుమన్ జయంతి సందర్భంగా నింబోలిఅడ్డ కాచిబస్తీ, మహావీర్ వ్యాయామశాల ఆధ్వర్యంలో నింబోలిఅడ్డ మహంకాళి ఆలయం నుంచి ప్రారంభమైన శోభయాత్రను కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. కన్నె రమేశ్‌యాదవ్, హరిసింగ్, కాలియసింగ్, సుభాష్ పటేల్, కేసరి నర్సింగ్‌యాదవ్, సంతోశ్, కృష్ణ,సూరి,లక్ష్మణ్,రవియాదవ్ పాల్గొన్నారు.

గోల్నాక పరిధిలో..

గోల్నాక : హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం అంబర్‌పేట, గోల్నాక డివిజన్లలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. పటేల్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ ఈ.విజయ్‌కుమార్‌గౌడ్ పూజలు చేశారు. గోల్నాకలోని హనుమాన్ ఆలయాల్లో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పూజలు చేయగా పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. సాయంత్రం భక్తులు హనుమాన్ శోభాయాత్ర, ద్విచక్రవాహనాలపై ర్యాలీ నిర్వహించారు. అవాంచనీయ ఘటనలు జరుగకుండా అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చిక్కడపల్లి వివేక్‌నగర్‌లో..

చిక్కడపల్లి : చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి సిందూర అభిషేకం, శతకలశ ఘటాభిషేకం, పంచామృత, ఫల, ఆకుపూజ, వడమాల పూజలు, మంత్ర పుష్పం నిర్వహించారు. ఆలయం కార్యనిర్వాహణాధికారి మాచర్ల దేవనాథం పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, బీఆర్ఎస్ యుజన విభాగం నాయకుడు ముఠా జయసింహ స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅర్చకులు బుగ్గా లక్ష్మీపతి శర్మ, అర్చకులు కె.కృష్ణమూర్తి, కందాల వెంకటాద్రి, ఎస్‌జీఎస్ ఆచార్య పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ..

వీరహనుమాన్ విజయ యాత్ర మూడు గంటల ప్రాంతంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌కు చేరుకుంది. అశోక్ మీదుగా కొనసాగిన ర్యాలీలో వేలాది మంది యువకులు పాల్గొన్నారు. నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, సెంట్రల్ జోన్ డీసీపీ అకాంక్షయాదవ్, డీసీపీ (ట్రాఫిక్) సాధన రేష్మీ పెరుమాళ్, అదనపు డీసీసీ ఆనంద్, చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేశ్ కుమార్, చిక్కడపల్లి సీఐ సీతయ్య బందోబస్తు పరిశీలించారు. కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్,వివిధ సంఘాల ఆధ్వర్యంలో స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు.

అంబర్‌పేట నియోజకవర్గంలో...

అంబర్‌పేట : హనుమాన్ జయంతి నేపథ్యంలో అంబర్‌పేట నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్ల పరిధిలోని బస్తీలు, కాలనీల్లో ఉన్న హనుమాన్ ఆలయాల వద్ద వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, కన్నె ఉమారమేశ్‌యాదవ్, ఈ.విజయ్‌కుమార్‌గౌడ్, వై.అమృత, వివిధ పార్టీల నాయకులు వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదానాలు చేశారు.బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని శ్రీరమణ థియేటర్ వద్ద ఉన్న హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోట్ల శివకుమార్, సంతోష్ పూజలు చేశారు.

ముషీరాబాద్‌లో...

ముషీరాబాద్ : రాంనగర్ ఈ సేవా వద్ద బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఎం.ఎన్. శ్రీనివాసరావు, ముఠా జయసింహ పాల్గొన్నారు. అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్,ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, దానం నాగేందర్, ఎంఎస్ శ్రీనివాసరావు, ఆలయ నూతన కమిటీ సభ్యులు బొట్టు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, విజయ్‌యాదవ్, పవన్ పాల్గొన్నారు. రాంనగర్ రామాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూజలు చేయగా చైర్మన్ రవి యాదవ్ పాల్గొన్నారు.

మెహిదీపట్నంలో..

మెహిదీపట్నం : కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్ డివిజన్ ఇబ్రహీంబాగ్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా సిరుగుమల్లె రాజువస్తాద్, వినాయక దయానంద్, రాకేశ్ పటేల్, పరమానందం, రిసాల బజార్‌లోని హనుమాన్ ఆలయంలో గోల్కొండ బోనాల కుల వృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబా చారి, నాయకులు శ్రీకాంత్‌చారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్‌చారి పూజలు చేశారు.

పాతనగరంలో ర్యాలీ

చాంద్రాయణగుట్ట : పాతనగరంలో హనుమాన్ జయంతి నేపథ్యంలో పలు ప్రాంతాల నుంచి హిందూ సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ గౌలిపుర మిత్రక్లబ్‌కు చేరుకున్నది. ఉదయం 10 గంటల సమయంలో దక్షిణ మండలం డీసీపీ పి.సాయి చైతన్య కాషాయం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆలె భాస్కర్‌రాజ్, ఆలె జితేంద్ర ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది.

పులిహోర ప్యాకెట్లు, జ్యూస్ పంపిణీ

కవాడిగూడ : హనుమాన్ జయంతి సందర్భంగా భోలక్‌పూర్‌లోని ఎస్‌బీఐ కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బింగి సుదర్శన్, బింగి నవీన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, ఫ్రూట్‌జ్యూస్, పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ సంజీవన్ ఆలయం చైర్మన్ నారాయణ కృష్ణమూర్తి, మోహన్, టింకు, పింటూ,బింగి కృష్ణ, గుండు సుధాకర్, గడ్డం నవీన్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న తెలంగాణ భజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు, ఎంఎల్‌సీ బొగ్గారపు దయానంద్

వీర హనుమాన్ విజయశోభాయాత్ర

- గౌలిగూడ రాంమందిర్ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 23 : హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరహను మాన్ విజయ శోభాయాత్ర విజయవంతమైంది. శోభాయాత్ర(బైక్ ర్యాలీ) గౌలిగూడ రాంమందిర్ నుంచి ప్రారంభమై పలు రహదారుల మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు చేరుకుంది. ఢిల్లీ పీఠాధిపతి శ్రీ చైతన్య ఆనంద మహారాజ్,శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి, వీహెచ్‌పీ జాతీయ కార్యదర్శి శ్రీ గోపాల్‌జీ, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, మాధవీలత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు భోజనపల్లి నరసింహమూర్తి, భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు,మాజీ అధ్యక్షులు సుభాష్‌చందర్, వీహెచ్‌పీ నాయకులు సత్యంజీ ,పగడాకుల బాలస్వామిలు బైకు ర్యాలీ ప్రారంభించారు.

కార్యక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు, యమన్ సింగ్, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ప్రతినిధులు గోవిందరాఠి, మెట్టు వైకుంఠం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా స్వాగత వేదికలు, ప్రసాదాల పంపిణీ..

పలు స్వచ్ఛంద సంస్థలు, యువ సంఘాలు, భక్త మండళ్లు గౌలిగూడ శ్రీరామ మందిరం నుంచి కాచిగూడ చౌరస్తా వరకు స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. రాంకోఠిలో నవల్‌కిశోర్ సాంక్లా, గులాబ్ శ్రీనివాస్, శైలేందర్‌యాదవ్, దిలీప్ ఘనాతే, మనోహర్ ఆధ్వర్యంలో స్వాగత వేదిక ను ఏర్పాటు చేసి ప్రసాదాల పంపిణీ చేశారు.

భారీ బందోబస్తు..

శోభాయాత్రను పురస్కరించుకొని నగర పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు వేలమంది పోలీసులతో భద్రతా చర్యలు తీసుకున్నారు. మంగళవారం ఉదయం రామమందిరంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ పూజలు నిర్వహించారు. సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్లు లింగేశ్వర్‌రావు, శ్రీనివాసాచారి, రాంబాబు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

- తెలంగాణ భజరంగ్ సేన ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర సంధర్భంగా ప్రత్యేక బైక్ ర్యాలీని సేన అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. భజరంగ్ సేన మహిళా అధ్యక్షురాలు రజని శ్రీరామోజు, సూర్య శుక్ల, సునీల్ అగర్వాల్, రవి, కాజల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పూజలు

అబిడ్స్ : గోషామహల్ నియోజకవర్గంలోని హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పూజలు చేశారు.

విజయయాత్రలో రాజాసింగ్, ఎంపీ అభ్యర్థి మాధవీలత

వీర హనుమాన్ విజయ యాత్ర సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ ర్యాలీలో పాల్గొని గౌలిగౌడ రాంమందిరంలో పూజలు చేశారు. బైక్‌పై ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన బీఆర్ఎస్ కన్నా అధ్వానంగా ఉందని ఆరోపించారు.

అదేవిధంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలత పార్టీ నాయకులు, కార్యకర్తలతో పలు ప్రాంతాల్లో తిరిగి ఆమె పూజల్లో పాల్గొని యాత్రలో ముందుకు సాగారు.

నామినేషన్ ర్యాలీకి భారీగా తరలిరండి

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని చాంద్రాయణగుట్ట ఇన్‌చార్జి ముప్పిడి సీతారాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్సార్టీ కాలనీ కార్యాలయంలో ఉప్పుగూడ, లలితాబాగ్, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్ డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా సీతారాంరెడ్డి మాట్లాడుతూ.. పదేండ్లుగా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేశారని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ పరిపాలన ఇప్పటికే ప్రజలకు అర్థమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌కి అవకాశం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీనివాస్‌యాదవ్ నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు జమ్మిచెట్టు రాజు, బి.బాల్‌రాజ్, నరేశ్ కుమార్, రాంసింగ్‌నాయక్, దిలీప్, పృథ్వీరాజ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

25న సురవరం పంచవర్ధిత ముద్రణ గ్రంథం ఆవిష్కరణ

తెలుగు యూనివర్సిటీ,ఏప్రిల్ 23 : తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి పంచవర్ధిత ముద్రణ గ్రంథం ఆవిష్కరణ సభ తెలంగాణ సారస్వత పరిషత్తులో 25న సాయంత్రం నిర్వహిస్తున్నట్లు భాషా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాళోజీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరుగనున్న సభలో సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డితో పాటు పలువురు విద్యావేత్తలు పాల్గొంటారని తెలిపారు.

గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రచారం

అబిడ్స్, ఏప్రిల్ 23 : జాంబాగ్ డివిజన్‌లో హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రచారాన్ని చేపట్టారు. పార్టీ నాయకులు ఎస్.ధన్‌రాజ్, పి.నరేందర్ యాదవ్, జైశంకర్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే తన గెలుపునకు దోహద పడ్తాయని గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి మాధవీలత ప్రచారం

గన్‌ఫౌండ్రి డివిజన్‌లో హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్వ దంపతులతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కావాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఔర్ ఏక్ బార్ చార్ సౌ పార్ అంటూ.. ఆమె తన ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజల మద్దతుతో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో విజయం సాధిస్తానన్నారు.

– అబిడ్స్

మీడియా రంగంలో మార్పులు రావాలి

అవార్డు గ్రహీతలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

రవీంద్రభారతి, ఏప్రిల్ 23 : మీడియా రంగంలో మంచి మార్పులు రావాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీల్ వెల్ సినీ సుస్వరాలు – 53 పేరిట ఉత్తమ జర్నలిస్టులకు పాత్రికేయ శిరోమణి ఉగాది పురస్కారాలు –2024, ఉత్తమ పాత్రికేయ ఉగాది పురస్కారాలు అందజేశారు.

మంగళవారం రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుఖేందర్‌రెడ్డి విచ్చేశారు. విజయ దుర్గ, నందిరాజు రాధాకృష్ణ, కాసుల ప్రతాప్, తాడి ప్రకాశ్, పున్నా కృష్ణామూర్తి, ఆర్.కమలహాసన్ పాత్రికేయ శిరోమణి, చేబోలు గీతాంజలి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా విరహత్ అలీ, పారుపల్లి శ్రీధర్, గురునాథ్ సర్వసిద్ధి, మహెక్ మూర్తి, కె.రమేశ్‌చంద్ర ఉత్తమ పాత్రికేయ ఉగాది పురస్కారాలు అందుకున్నారు.

కార్యక్రమంలో నిర్వాహకులు నవరస గాయని ఆమని, మహ్మద్ రఫీ, డాక్టర్ కుసుమ భోగరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు..

చిక్కడపల్లి, ఏప్రిల్ 23 : ప్రజలకు బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని సకల జనుల చర్చా వేదిక కన్వీనర్ దొమ్మాట వెంకటేశ్ విమర్శించారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేదిక ఆధ్వర్యంలో 'ప్రమాదంలో ప్రజాస్వామ్యం' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దొమ్మాట వెంకటేశ్ మాట్లాడుతూ.. పదేండ్లుగా మత రాజ్యం కొనసాగుతుందదన్నారు. బీజేపీ పాలన అంతా మతం పునాదుల మీద నడుస్తుందని విమర్శించారు. అభివృద్ధి అంతా కుంటుపడిందన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా లౌకిక ప్రజాశక్తులన్నీ ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వేదిక కో – కన్వీనర్ నవారీ ప్రభాకర్ రెడ్డి, ఆర్. హరిత్‌రూడా, జి.శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్‌ఫామ్‌పై వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 23 : గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (65) శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్– 2 చివర్లో కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ సోమవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు పుల్‌చొక్కా, నషం రంగు ప్యాంట్ ఉన్నదని, 5.3 అడుగుల ఎత్తు ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గోల్కొండలో ఎంఐఎం బహిరంగ సభ

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ

మెహిదీపట్నం, ఏప్రిల్ 23 : గోల్కొండలో హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభకు ఎంఐఎం శాసన సభాపక్ష నాయకుడు, చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టోలిచౌకి డివిజన్‌లో కార్వాన్ ఎమ్మెల్యే ప్రచారం

టోలిచౌకి డివిజన్‌లో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్రంట్ కాటేజ్, అఠ్ఠారా సిడి, ప్రియదర్శిని స్కూల్ పరిసర ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, వజీ ఉజ్జామసిద్దిఖీ, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఊపందుకున్న ప్రచారం

- ఇంకా ఖరారు కాని కాంగ్రెస్ అభ్యర్థి
- నేడు బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

అసదుద్దీన్ ఒవైసీ, మజ్లిస్ అభ్యర్థి

గడ్డం శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి

మాధవీలత, బీజేపీ అభ్యర్థి

అబిడ్స్, ఏప్రిల్ 23 : హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి విజయం సాధించేందుకు అన్నిపార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. 40 ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న మజ్లిస్‌ను ఓడించేందుకు బీజేపీ మహిళా విద్యావంతురాలైన మాధవీలతను రంగంలోకి దింపగా బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకులు, విద్యా సంస్థల అధిపతి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను పోటీకి నిలిపింది. కాగా కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే నామినేషన్ దాఖలుకు కేవలం ఒక రోజు మాత్రమే మిగిలి ఉండగా.. కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సమీర్ వలియుల్లా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడంతో ఆయన పేరు ఖరారయ్యే అవకాశాలున్నాయి.

తొలి సీఎం కేసీఆర్ పథకాలతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్..

మజ్లిస్ నుంచి పోటీకి దిగిన ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యేలు పాదయాత్ర చేసి ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాలను నిర్వహిస్తూనే బస్తీలలో పాదయాత్రలు చేసి ఓటర్లను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అన్ని వర్గాల వారి మద్దతుతో విజయం సాధిస్తానన్నారు. బీజేపీ అభ్యర్థి మాధవీలత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డుప్లికేట్, మృతి చెందిన ఓటర్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందజేసి వాటన్నింటిని తొలగించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. ఐదు లక్షల వరకు ఓట్లపై ఫిర్యాదు చేయగా అధికారులు వాటిని పరిశీలించి తొలగించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

నేడు బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల నామినేషన్‌ల దాఖలు..

బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆలయం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేయనున్నట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బీజేపీ అభ్యర్థి మాధవీలత చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు.

ఇదిలా ఉండగా మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన విషయం విధితమే. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి సమీర్ వలియుల్లా నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేసే అవకాశాలున్నాయని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

కొత్త హబ్‌ను ప్రారంభించిన ఆకార్డియన్ టెక్నాలజీస్

రవీంద్రభారతి, ఏప్రిల్ 23 : యూకేకు చెందిన సంస్థ ఆకార్డియన్ టెక్నాలజీస్, కొత్త కార్యాలయాన్ని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సంస్థ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సైబర్ టవర్‌లో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది వేడుకలకు మంత్రి హాజరయ్యారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇప్పటికే 80 మందితో సే